క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి పర్యటన

త్రిపురారం : సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి సోమవారం మండలంలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు త్రిపురారం మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల30 నిమిషాలకు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో నూతన బ్లాక్, ఉదయం 10గంటలకు కేజీబీవీ నూతన భవనం 11 గంటలకు మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నర్లకంటిగూడెంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని మండల నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పేర్కొన్నారు.

డైరీ ఆవిష్కరణ



డైరీ ఆవిష్కరిస్తున్న సీఐ, ఎస్‌ఐ

కొండమల్లేపల్లి : బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీని కొండమల్లేపల్లి సీఐ ధనుంజయగౌడ్, పెద్దవూర ఎస్‌ఐ వీరబాబులు ఆవిష్కరించారు. అనంతరం సీఐ, ఎస్‌ఐలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ సెక్రెటరీ, ప్రెసిడెంట్‌లు నాతి యాదయ్య, పెద్దిశెట్టి వసంత్‌కుమార్, నందాసు రవి, మునగాల పరిపూర్ణచారి, నడింపల్లి వేణు, నరేందర్, మహేశ్, నాగరాజు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఒకేసారి మూడు ఉద్యోగాలు



డైద రవి

మిర్యాలగూడ టౌన్ : ఇటీవల వెలువడిన ఉపాధ్యాయ ఫలితాల్లో పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన డాక్టర్ డైద రవికి ఒకే సారి మూడు ఉద్యోగాలను సాధించాడు. ఒకేసారి జూనియర్ లెక్చరర్ ఇంగ్లీష్, గురుకుల పీజీటీ ఇంగ్లీష్, గురుకుల టీజీటీ ఇంగ్లీష్ ఉద్యోగాల్లో ఎంపికయ్యాడు. మూడు ఉద్యోగాలను సాధించడంపై మిత్రులు జాజుల లింగం గౌడ్, అనంతుల సోమయ్య, రమేష్, కొమ్ము కిరణ్, అంజి యాదవ్‌లు రవిని ప్రత్యేకంగా అభినందించారు.

పీఏసీఎస్ చైర్మన్‌కు సన్మానం



శ్రీశైలంయాదవ్‌ను సన్మానిస్తున్న నాయకులు

చందంపేట : మండలంలోని తిమ్మాపురం పీఏసీఎస్ చైర్మన్‌గా ఎన్నికైన కొండ్ర శ్రీశైలం యాదవ్‌ను ఆదివారం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటయ్య, నక్క ఎల్లయ్య, యాదయ్య, ఆంజనేయులు, నగేశ్, సైదయ్య, ఇద్దయ్య, నర్సింహ, బుచ్చయ్య పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

నల్లగొండటౌన్: లేబర్ అధికారుల పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య భవన్‌లో సీఐటీయూ పట్టణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు కార్డుల రెన్యువల్, తదితర సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. సంఘం పట్టణ అధ్యక్షుడు సలివోజు సైదాచారి అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు బైరోజు ఆంజనేయులు, కోశాధికారి కావునపల్లి సురేష్, సహాయ కార్యదర్శి గడగోజు సైదాచారి, ప్రచార కార్యదర్శి గడగోజు శ్రీనివాసచారి, సభ్యులు పాల్గొన్నారు.

అల్పాహారం అందజేత

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహం విద్యార్థులకు పూర్వ విద్యార్థి ఆమంచి రాజలింగం ఆదివారం అల్పాహారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇదే వసతి గృహంలో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుకున్నాని తెలిపారు. ఈ సందర్భంగా వసతి గృహానికి గోడ గడియారం అందజేశారు.

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మునుగోడు: రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మునుగోడును తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రధాన లక్ష్యమని డీసీసీబీ డైరెక్టర్, మునుగోడు పీఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మునుగోడు మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి మునుగోడు పట్టణంలో నాలుగు లేన్ల రోడ్డు విస్తరణతోపాటు డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ కోసం రూ.24 కోట్ల నిధులను ఎమ్మెల్యే మంజూరు చేయించారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాల వెంకన్నయాదవ్, వెదిరే విజందర్‌రెడ్డి, కుంభం యాదగిరిరెడ్డి, మేకల మల్లయ్య, ముత్తయ్య, నర్సింహ పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం

దేవరకొండ : ఐదేళ్లలోపు చిన్నారులందరికీ విధిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ కృష్ణకుమారి అన్నారు. ఆదివారం దేవరకొండ బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌గౌడ్, ఉమా మహేశ్వర్, భాస్కర్‌రెడ్డి, హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, పంతులాల్, తాళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం

హాలియా : మండల కేంద్రంలో ఇఆదివారం నిర్వహించి పల్స్ పోలియో కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ రామకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ చింతల దీప్తిచంద్రారెడ్డితో కలిసి అనుముల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలంలో ఐదేళ్లలోపు పిల్లలు 7,650 మంది ఉన్నారని వారిలో 6,476 మందికి పోలియో చుక్కలను వేసినట్లు తెలిపారు. 12సబ్ సెంటర్ల పరిధిలో 85శాతం పోలియో చుక్కలను వేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ మోతిలాల్, పీహెచ్‌ఎన్ లుత్రి మేరీ, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, హెల్త్ అసిసెంటు సైదులు, దయాసాగర్, లక్ష్మి, జావేద్ పాల్గొన్నారు.

డిండి : మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ డ్యానియల్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మండలంలో ఏర్పాటు చేసిన 33 కేంద్రాల్లో 4,341మంది చిన్నారులకు గాను 4073మందికి పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బూషిపాక వెంకటయ్య, పీహెచ్‌సీ వైద్యసిబ్బంది సూపర్ వైజర్లు, ఏఎన్‌ఎమ్‌లు,ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (నాగార్జునసాగర్) : పోలియో రహిత నిర్మూళనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మేరావత్ ముని నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని నాయకునితండాలో పల్‌పోలియోను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో విజయ భాయి, విజయ, శ్రీను, ముని, బింధు, సరిత, సామ్రాజ్యం, శారద, సిరి తదితరులు పాల్గొన్నారు.

98 శాతం పల్స్ పోలియో నమోదు

కొండమల్లేపల్లి : మండలంలో 98 శాతం పల్స్ పోలియో కార్యక్రమం నమోదైనట్లు మండల వైద్యాధికారి ఆర్.ఉషారాణి తెలిపారు. కొండమల్లేపల్లి పీహెచ్‌సీ పరిధిలో 3871 మందికి పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. 26 బృందాలు ఆయా గ్రామాల్లో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సీహెచ్‌ఓ అన్నమ్మ, హెచ్ఈఓ బి.హవిల్‌కుమార్, కె.రాణి, పి.రవి, ఎస్.విజయ్, కె.లక్ష్మమ్మ, లలిత, బ్లెసి తదితరులు పాల్గొన్నారు. కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఊరె జనార్దన్, హెచ్.శ్రీరాములు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలో 5లోపు పిల్లలందరికీ తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పల్స్ పోలియోచుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మండలాన్ని పోలియో రహిత మండలంగా తీసుకువచ్చేందుకు సహకరించాలని కోరారు. ఐదేళ్లలోపు పిల్లలను 2374మందిని గుర్తించగా 2243 మంది పోలియో చుక్కలు వేయించుకున్నారు.

మిర్యాలగూడ : పట్టణంలోని 45వ వార్డు ముత్యాలమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన పోలియో సెంటర్‌లో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో డిప్యూటీ డీఎంహెచ్‌వో కేస రవి, బంగారు యుపీహెచ్‌సీ డీఆర్ సుచేరిత, కొంక శ్రీనివాస్, కొంక వెంకన్న, లింగంపల్లి మట్టయ్య, ఆశా వర్కర్, నాగలక్ష్మీ, కోల మహేష్ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండలకేంద్రంతో పాటు కోదండాపురంలో ఆదివారం జిల్లా పరిషత్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణిఏవిరెడ్డి పోలియో చుక్కలు వేసి పల్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితానర్సింహ,ఎంపీటీసీలు మధుసూధన్‌రెడ్డి,మైనం సంధ్యజానయ్య,రామలింగం తదితరులున్నారు.

మిర్యాలగూడ అర్బన్ : పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా 89 శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కేశారవి తెలిపారు. ఆదివారం పోలియో చుక్కలు వేసుకోలేని చిన్నారులకు సోమవారం వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వేస్తారని తెలిపారు. పట్టణంలోని రామచంద్రగూడెం లోని ఆగ్రోఫాంలో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కార్యక్రమంలో వైద్య సిబ్బంది పగడాల చెతన్య, విజయలక్ష్మి, ఆశా వర్కర్ జయమ్మ, అంగన్‌వాడీ టీచర్ నాగమణి, రమాదేవీలు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని జెడ్పీటీసీ ధనావత్ భారతీ ఆదివారం ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శంకర్ నాయక్, వైస్ ఎంపీపీ మట్టయ్య, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

నిడమనూరు : మండలంలో 5,143 మంది లక్ష్యం కాగా ఆదివారం 5,107 మంది పిల్లలకు పోలియో డ్రాప్స్ వేసినట్లు నిడమనూరు పీహెచ్‌సీ డాక్టర్ మాధవ్‌కుమార్ తెలిపారు. పోలియో ఆదివారం కార్యక్రమంలో బాగంగా మండలంలో 27కేంద్రాలు, 9మొబైల్ టీంల ద్వారా పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన 12 పోలియో కేంద్రాల్లో 92శాతం పూర్తయినట్లుగా డాక్టర్ నగేష్ తెలిపారు. రెండు రోజుల్లో వందశాతం పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని డాక్టర్ కోరారు.

చందంపేట : నిండు జీవితానికి రెండు చుక్కల పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఎంపీపీ నూన్సావత్ పార్వతీచందునాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పల్స్ పోలియో కేంద్రాన్ని ఆమె సందర్శించి చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి చందులాల్, శరత్, ఎంపీటీసీ మల్లయ్య, కోఆప్షన్ సభ్యుడు సాధిక్ పాల్గొన్నారు.

చింతపల్లి : మండల వ్యాప్తంగా 2293 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు మండల వైద్యాధికారి తెలిపారు. మొబైల్ టీమ్ ద్వారా 67 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు తెలిపారు. మండలంలోని గొడుకొండ్ల పోలియో కేంద్రాన్ని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్‌కుమార్, జెడ్పీటీసీ కంకణాల ప్రవీణవెంకటరెడ్డి, వైద్యాధికారులు శ్రీదేవి, ఇక్బాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



త్రిపురారం : చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీటీసీ భారతీ



చింతపల్లి : పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



హాలియా : మధారిగూడెంలో పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ



మిర్యాలగూడ : చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్



నాగార్జున సాగర్ : పోలియో చుక్కలు వేస్తున్న ఆరోగ్య సిబ్బంది



తిరుమలగిరి : నాయకునితండాలో పల్స్‌పోలియోను ప్రారంభిస్తున్న ముని నాయక్



పెద్దఅడిశర్లపల్లి : పోలియో చుక్కలు వేస్తున్న జెడ్పీ ఫ్లోర్ లీడర్ శోభారాణి



అడవిదేవులపల్లిలో..

ఉత్తమ ఫలితాలు సాధించాలి

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థులు పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడావత్ రవినాయక్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18న నిర్వహించిన జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆదివారం పట్టణంలోని కేఎల్ఎన్ బాలికల జూనియర్ కళాశాలలో బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం కోసం టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కేఎల్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్, కరస్పాండెంట్ నరేందర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, నాయకులు రమేష్, లక్ష్మణ్, జగన్, సైదానాయక్, సుమన్, అఖిల్, నాగపుష్ప, రవినాయక్, వీరన్న, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి చిత్రలేఖనంలో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : డ్రీమ్ ఆర్ట్స్ అకాడమి జయవాడ ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ ఆలిండియా యూత్ అండ్ చిల్డ్రన్ ఆర్ట్స్ కాంపిటేషన్‌లో పట్టణానికి చెందిన విజయ్ డ్రాయింగ్ క్లాసెస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ చిత్రలేఖనంలో 8వ తరగతి చదువుతున్న నాగ నందిని, 3వ తరగతి చదువుతున్న ఆద్య, 4వ తరగతి చదువుతున్న కె.మన్విత్‌రెడ్డి, టి.అక్షయలు వేసిన చిత్రాలకు బంగారు పథకాలు రాగా 3వ తరగతి చదువుతున్న పి.అద్య, శ్రేనిక్‌సాయి, యూకేజి చదువుతున్న అరోహి ముఖర్జీ, డెభద్రితగోష్, 8వ తరగతి చదువుతున్న బి.ఉజ్వల వేసిన చిత్రాలకు వెండి పథకాలు లభించినట్లు చిత్రకారుడు యినుగుర్తి విజయ్‌కుమార్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు కేఎల్ డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ వడ్డేశ్వరంలో బహుమతులు అందించారు.

భూ సమస్యలు పరిష్కరించాలి

చింతపల్లి : ప్రభుత్వం నూతనంగా చేపట్టిన భూ సమస్యల పరిష్కార కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీఓ శ్రీరాములు ధరణి దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి ధరణి దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కరించే దిశగా ఈనెల 2 నుంచి 9వ తేదీ వరకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ అర్షద్, ఆర్ఐ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలి

మిర్యాలగూడ : ఎండిపోయిన పంట పొలాలను అధికారులు పరిశీలించి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి వినోద్‌నాయక్ అన్నారు. ఆదివారం దామరచర్లలోని నర్సాపురం, శాంతినగర్, తిమ్మాపురం, కల్లేపల్లి గ్రామాల్లో ఎండిపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. నీళ్లు లేక వందల ఎకరాల్లో వరి, మిర్చి, పండ్ల తోటలు చేతికందే దశలో పూర్తి ఎండిపోయాయన్నారు. అదే విధంగా వేసవికాలం సమీపిస్తున్నందున మండలంలో తాగునీటి ఎద్దడి నెలకొందని, దాంతో ప్రజలకు తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు ఎండిన పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి పంపించాలని, తాగునీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపానాయక్, దయానంద్, ఎర్రనాయక్, కోటిరెడ్డి, బాలు, విజయ్, పాండు, పాల్గొన్నారు.



దామరచర్లలో ఎండిన పంట పొలాలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ఆర్టీసీ బస్టాండ్‌లో అన్నదానం



ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న వాసవి క్లబ్ గ్రేటర్ సభ్యులు

మిర్యాలగూడ టౌన్ : స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం గోళ్ల మురళీ, సునీత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ గ్రేటర్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎండ తీవ్రంగా ఉండటంతో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్, ఆర్టీసీ కానిస్టేబుల్ జయలక్ష్మి, వాసవీ క్లబ్ గ్రేటర్ అధ్యక్షులు రేపాల శ్రీనివాస్, కార్యదర్శి మల్లయ్య, కోశాధికారి జనార్దన్, ఐపీసీ శత్రయ్య, డిస్టిక్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ లకుమారపు పాండురంగయ్య, విద్యాసాగర్, నీలా ఆనంద్, మంచుకొండ శ్రీనివాస్, రమేష్, శశ్రీనివాస్, వెంకన్న, రవి, వేణు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేరూర్ శివాలయం చైర్మన్‌గా కొండారెడ్డి



హాలియా : అనుముల మండలంలోని పేరూర్ లోని శ్రీ స్వయంభూ సోమేశ్వర స్వామి ఆలయ నూతన చైర్మన్‌గా మదారిగూడెం గ్రామానికి చెందిన రిక్కల కొండారెడ్డిని నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ధర్మకర్తలుగా చెన్నబోయిన శ్రీనయ్య, యడవెల్లి సునిత, జానపాటి వెంకన్న, కొండోజు సైదాచారి, ఆంగోతు పాండునాయక్, దుండిగల నర్సింహలతో పాటు అర్చకులుగా గంగపురం రాకేష్ శర్మను నియమిస్తున్నట్లు ఆలయ ఈఓ వెంకటనారాయణ తెలిపారు. సోమవారం ఉదయం 9గంటలకు పాలకమండలి సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకారానికి మాజీ మంత్రి జానారెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పండుగ సందర్భంగా మార్చి 8 నుంచి 10 తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సవాల సందర్భంగా కోలాట పోటీలు, ఆర్కెస్ట్రాలు, కబడ్డీ పోటీలు, భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివ రాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఉద్యోగుల వినతి

మిర్యాలగూడ టౌన్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేందుకు ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ టీఎస్‌సీపీఈయూ జిల్లా అధ్యక్షుడు రాందాసు ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఠాగూర్ సురేందర్‌సింగ్ మాట్లాడుతూ సీపీఎస్ పెన్షన్ విధానంతో వృద్ధాప్యంలో పెన్షన్ లేక ఆర్థిక, అనారోగ్య సమస్యలతో పోరాటం చేస్తున్నారన్నారు. సీపీఎస్ విధానం రద్దుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అధినేతలు ఖర్గే, రాహుల్‌గాంధీలు స్పష్టం చేశారన్నారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని బహిరంగ సభలో పేర్కొన్నాడన్నారు. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానం కోసం మరోసారి సీఎం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పీఎస్ విధానాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు లావూరి బాలు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పంకజ్‌రెడ్డి, వల్లపుదాసు భూలక్ష్మి, శ్రీశైలం, మధు, మౌలానా, యోగేందర్, శేఖర్, ప్రశాంతి, హరిణి, రజితతో పాటు అన్ని శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

మంత్రి కోమటిరెడ్డికి అంగన్‌వాడీల వినతి

రామగిరి(నల్లగొండ): అంగన్‌వాడీ టీచర్లకు ప్రతినెల ఒకటో తేదీన వేతనాలు ఇప్పించాలని కోరుతూ ఆదివారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తిప్పర్తిలో వినతి పత్రం అందజేశారు. వేతనాన్ని రూ.28 వేలు చేయాలని, తెల్లరేషన్ కార్డులు అందజేయాలని, హెల్త్ కార్డులు అందజేయాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా ఒక పూట బడులు నిర్వహించాలని, ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టులు భర్తీ చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ నామిరెడ్డి నిర్మల, జిల్లా అధ్యక్షురాలు జొన్నలగడ్డ వెంకటరమణ, జిల్లా కార్యదర్శి మజ్జిగపు సునిత తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

క్లబ్ సేవలు అభినందనీయం

నల్లగొండ టూటౌన్: ఛత్రపతి శివాజీ ఫుట్‌బాల్ క్లబ్ సేవలు అభినందనీయమని యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుంభం నర్సిరెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ ఫుట్‌బాల్ లీగ్ పోటీలను ఆదివారం నల్లగొండలోని మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఛత్రపతి శివాజీ స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు మాట్లాడుతూ సీఎస్ఎల్ లీగ్ పోటీల్లో పాల్గొనడానికి 50 మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, క్రీడాకారులు నిరంతరం రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఉద్యోగస్తులకు, సీనియర్ సిటిజన్లకు సాయంత్రం ఫుట్‌బాల్ లీగ్ పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మాడుగుల శ్రవణ్, కోచ్ మద్ది కరుణాకర్, రాచూరి గణేశ్, నగేష్, వెంకటసాయి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభిస్తున్న కుంభం

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



శేఖర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

నిడమనూరు : మండలంలోని ఊట్కూర్ గ్రామానికి చెందిన నర్సింగ్ శేఖర్, నర్సింగ్ రాములు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. నర్సింగ్ రాములు చిన్న కుమార్తె వివాహం ఈనెల 6న ఉండగా శేఖర్ ఫిబ్రవరి 28న శుభలేఖలు పంచడానికి వెళ్లి ప్రమాదానికి గురై ఈనెల 1న మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రమాద వివరాలను తెలుసుకుని సంతాపం ప్రకటించారు.మృతుల కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం, నాయకులు మేరెడ్డి వెంకట్రాహుల్, నందికొండ మట్టారెడ్డి, కొండా శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్‌లు నర్సింగ్ కృష్ణయ్య, నర్సింగ్ విజయ్ కుమార్, ముంగి శివ మారయ్య పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో గుర్తింపు



మాట్లాడుతున్న శాంతిపాల్‌రెడ్డి

హాలియా : చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ శాంతిపాల్ రెడ్డి అన్నారు. పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఐదు మండలాల అభ్యాసకుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కత్తి కంటే కలం గొప్పదని భావించి నియోజకవర్గంలోని ప్రతి పేద విద్యార్థికి విద్య అందని ద్రాక్ష కాకుడదని పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో బోధకులను ఏర్పాటు చేసి గత మూడేళ్లుగా పేద పిల్లల కోసం రాత్రి బడులు నిర్వహిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద పిల్లలకు ఉచిత విద్యను అందించి వారి బంగారు భవిష్యత్‌ను తీర్చిదిద్దడానికి పల్‌రెడ్డి ఫౌండేషన్ ఎంతో కృషి చేస్తోందన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా ఒక్కో బోధకుడికి రూ. 2వేల గౌరవ పారితోషికాన్ని ఇస్తూ విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్‌రెడ్డి ఫౌండేషన్ ప్రాజెక్టు డైరెక్టర్లు యాదగిరిరెడ్డి, పల్‌రెడ్డి నరసింహరెడ్డి, వివిధ మండలాల కోఆర్డినేటర్లు సునీత, రమేష్ రెడ్డి,షేక్ రిజ్వాన్‌బాబా, శేఖర్, గుండెబోయిన అంజి యాదవ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : దామరచర్ల మండలంలోని కొండ్రపోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998–99 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు సీల్వర్ జూబ్లీ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆనాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. 25 ఏళ్ల తరువాత ఒకే వేదిక వచ్చారు. అనంతరం ఆనాటి గురువులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో నర్సింహ్మ, చంద్రశేఖర్, లక్ష్మయ్య, హరికృష్ణ, భూలక్ష్మి, పుష్ప, సౌజన్య, వాణి, మధు, చిరంజీవి ఉన్నారు.